## శ్యాంబాబా మందిర్‌లో గో ఆత్మీయ సమ్మేళనం

నటుడు సుమన్‌ను సన్మానిస్తున్న నందకిశోర్

కాచిగూడ, సెప్టెంబర్ 22 : గోరక్ష మహా పాదయాత్రను బాలకృష్ణ గురుస్వామి కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు చేయుటకు నిర్ణయించారు. ఇందులో భాగంగా కాచిగూడ శ్యాంబాబా మందర్‌లో గో భక్తుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా నటుడు సుమన్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎమరాల్డ్ స్వీట్ హౌస్ అధినేత విజయరామ్ యాదవ్, మహర్షి మహరాజ్, వీరేంద్ర మహరాజ్ స్వామిజీ, విశ్వహిందూ పరిషత్ నాయకులు బుచ్చిరెడ్డి, చిట్టబోయిన నందకిశోర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ శాంతి కోసం విద్యార్థులు కృషి చేయాలి

ప్రపంచ శాంతి సమావేశంలో పాల్గొన్న బ్రహ్మకుమారీలు

చిక్కడపల్లి, సెప్టెంబర్ 22 : ప్రపంచ శాంతి కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని బ్రహ్మకుమారీస్ సీనియర్ ప్యాకల్టీ వసంతలక్ష్మి అన్నారు. బాగ్‌లింగంపల్లిలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కళాశాలల్లో అంతర్జాతీయ శాంతి దినోత్సవం సందర్భంగా ఆదివారం విద్యార్థులకు సదస్సును నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన వసంతలక్ష్మి మాట్లాడుతూ అహింస, శాంతి, సోదరభావన కోసం విద్యార్థులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నవ్యనాటక సమితి ప్రత్యేక సంచిక ఆవిష్కరణ

నవ్యనాటక సమితి ఆధ్వర్యంలో తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో జరుగుతున్న 49వ అఖిల భారత సంగీత, నృత్య పోటీలలో భాగంగా 4వ రోజు ఆదివారం ప్రత్యేక సంచికను వక్తలు జి. వసుంధర, డాక్టర్ కళాకృష్ణ, కె. సాగరరావు, వాసా గోపినాథరాలు ఆవిష్కరించారు. అనంతరం ప్రముఖ సంగీత, నృత్య గురువులు పాల్గొని యువ ఔత్సాహిక కళాకారులకు పలు అంశాలపై ప్రసంగాలతో వివరించారు. – తెలుగు యూనివర్సిటీ

## రక్తదానం ప్రాణ దానంతో సమానం

గుడిమల్కాపూర్ డివిజన్‌లో నిర్వహించిన రక్తదాన శిబిరంలో పాల్గొని ప్రసంగిస్తున్న మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్

కార్వాన్, సెప్టెంబర్ 22 : రక్తదానం అనేది ఒకరి ప్రాణాలు కాపాడుతుందని ఇలాంటి రక్తదానంలో పాల్గొని రక్తదానం చేయడం గొప్ప విషయమని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. భారత ప్రధాని నరేంద్రమోడీ 74వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని బీజేపీ చేపట్టిన సేవా పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా బీజేపీ కిసాన్ మోర్చా తెలంగాణ ఉపాధ్యక్షుడు దేవర శ్రీనివాస్ ఆధ్వర్యంలో గుడిమల్కాపూర్ డివిజన్‌లోని తాళ్లగడ్డ రాజలింగయ్య కబడ్డీ స్టేడియం ప్రాంగణంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈటల రాజేందర్ మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలో దేశం అభివృద్ధి వైపు దూసుకుపోతున్నదన్నారు. బీజేపీ చేపట్టిన సభ్యత్వ నమోదును పార్టీ నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం రక్తదానం చేసిన 30 మందికి దేవర శ్రీనివాస్‌తో కలిసి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా తెలంగాణ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు గూనేటి కిరణ్, బీజేపీ ప్రధాన కార్యదర్శి గుజ్జల ప్రేమేందర్ రెడ్డి, గోల్కొండ జిల్లా బీజేపీ అధ్యక్షుడు పాండు యాదవ్, జాతీయ కౌన్సిల్ మెంబర్ పాపయ్య గౌడ్‌లతో పాటు కార్వాన్ బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## నేడు చలో సంక్షేమ భవన్ విజయవంతం చేయండి

గోల్నాకలో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కేవీపీఎస్ నాయకులు

గోల్నాక, సెప్టెంబర్ 22 : సంక్షేమ హాస్టళ్ల విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నేడు సోమవారం చేపడతున్న చలో సంక్షేమ భవన్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న ధర్నాను విజయవంతం చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి బిట్ర సుబ్బారావు పిలుపునిచ్చారు. ఆదివారం గోల్నాకలో నిర్వహించిన కార్యక్రమంలో ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు జి.రాములు, ఇందిర, రేణుక, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆక్యుపంక్చర్ మెడికల్ కౌన్సిల్‌ను ఏర్పాటు చేయాలి

రవీంద్రభారతి,సెప్టెంబర్ 22 : రాష్ట్ర ప్రభుత్వం ఆక్యుపంక్చర్ వైద్యాన్ని గుర్తించి , తెలంగాణ ఆక్యుపంక్చర్ మెడికల్ కౌన్సిల్‌ను ఏర్పాటు చేయాలని తెలంగాణ ఆక్యుపంక్చర్ ఆకక్యుప్రెషర్ ప్రాక్టిషనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డా.ఎన్.సుధీర్, ప్రధాన కార్యదర్శి డా.పీఎస్ సాగర్, కోశాధికారి గొల్ల సుభాష్‌లు డిమాండ్ చేశారు.

ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2018లో ఆక్యుపంక్చర్‌ను ఆరోగ్య సంరక్షణ వ్యవస్థగా ఆమోదించిందని వివరించారు. తెలంగాణలో కూడా సీఎం రేవంత్‌రెడ్డి ఆక్యుపంక్చర్ వైద్యానికి సహకారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు డాక్టర్ రాకేష్, జైశ్వాల్, డాక్టర్ అనిల్‌కుమార్, డాక్టర్ త్రివిక్రమ్, ఎస్.రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షం ప్రభావిత పాంతాల్లో ..

ఇబ్బందులు లేకుండా..! నాంపల్లి నియోజకవర్గం మల్లేపల్లిలో శనివారం రాత్రి కురిసిన వర్షం కారణంగా రోడ్లపై నిలిచిన నీటిని జీహెచ్ఎంసీ సిబ్బంది సాఫీగా పోయేలా చర్యలు తీసుకున్నారు. – మెహిదీపట్నం సెప్టెంబర్ 22

కార్వాన్ నియోజకవర్గం నానల్‌నగర్ డివిజన్‌లోని టోలిచౌకి చౌరస్తాలో శనివారం రాత్రి కురిసిన వర్షం కారణంగా రోడ్లపై నిలిచిన నీటిని జీహెచ్ఎంసీ ఎమర్జన్సీ బృందాలు సాఫీగా పోయేలా చర్యలు చేపట్టారు.ఈ పనులను జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు,నానల్‌నగర్ కార్పొరేటర్ ఎండీ.ననీరుద్దీన్ పర్యవేక్షించారు.

కార్వాన్ నియోజకవర్గంలో వర్షం ప్రభావిత ప్రాంతాల్లో శనివారం అర్ధరాత్రి ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్,నానల్‌నగర్ కార్పొరేటర్ ఎండీ.ననీరుద్దీన్‌తో కలిసి పర్యటించారు. ముంపునకు గురైన ప్రాంతాల్లో తక్షణ సహాయ చర్యలు చేపట్టి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. – మెహిదీపట్నం సెప్టెంబర్ 22

## కబ్జా నుండి చెరువులను కాపాడాలి

కార్వాన్, సెప్టెంబర్ 22 : నగరంలోని చుట్టుపక్కల ప్రాంతాలలో ఉన్న చెరువులు, కుంటలను కాపాడాలని కోరుతూ ప్రైమరీ ఫిషర్‌మెన్ కో–ఆపరేటివ్ సొసైటీ ప్రతినిధులు తెలంగాణ ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయికుమార్‌ను ఆదివారం ఆయనను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజేంద్రనగర్ పరిధిలోని చెరువులు, కుంటలు, గండిపేట , హిమాయత్ సాగర్ల దిగువ నుంచి పురానాపూల్ వరకు తమకు చేపలు పట్టేందుకు బైలాస్ ప్రకారం ఉన్నదన్నారు. ఇందులో భాగంగా రాజేంద్రనగర్‌లోని అగ్రి బయోడైవర్సిటీ పార్కులో ప్రేమావతి పేట్ పెద్ద చెరువు 110 ఎకరాలు ఉన్నదని ఈ చెరువును ప్రెస్టీజ్ గ్రూప్ ఆఫ్ వారు కబ్జా చేసి ప్లాట్లుగా విభజించి అమ్ముకునేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు ఫిర్యాదు చేశారు. చెరువుల కబ్జాను అడ్డుకొని తమ జీవనోపాధిని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కట్టా లింగం, బాల నర్సింహ, మురారి రాంబాబు,చెర్కుబాబు, అభిమన్యు, కుమార్, స్వామి, అర్వింద్ కుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయికుమార్‌కు వినతి పత్రం అందజేస్తున్న ప్రైమరీ ఫిషర్‌మెన్ కో–ఆపరేటివ్ సొసైటీ ప్రతినిధులు

నైతిక విలువలు కాపాడుకోవాలి

నాంపల్లి మదీన ఎడ్యుకేషన్ సెంటర్‌లో జమాతే ఇస్లామిక్ హింద్ తెలంగాణ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం నైతిక విలువలను కాపాడుకోవడం అంశంపై సంస్థ కార్యదర్శి జుహా అధ్యక్షతన జరిగిన సదస్సులో వక్తలు రిటా సురానా,భుపేందర్ కౌర్, బసంతీకౌర్, ప్రభ వల్లవరపు, చంద్రిక దేవి పాల్గొని నైతిక విలువలు లోపించడంతో సమాజంలో జరుగుతున్న అనార్థలపై ప్రసంగించారు. (తెలుగు యూనివర్సిటీ)

బీజేపీ సభ్యత్వ నమోదు అంబర్‌పేట డివిజన్‌లోని బాపూనగర్‌లో ఆదివారం నిర్వహించారు. దివ్యాంగులు, ఆటో కార్మికులను, మహిళలను, యువకులకు బీజేపీ సభ్యత్వం ఇచ్చారు. దీనికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి సి.కృష్ణాయాదవ్ హాజరయ్యారు. కార్యక్రమంలో నాయకులు నాగభూషణం చారి, ఎ.భిక్షపతి, ఎ.యశ్వంత్, తిరుపతి గుప్తా,దయాకర్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు. – అంబర్‌పేట

## విశ్వేశ్వరయ్య ఆదర్శంగా.. సేవలు

టీజీఎస్‌పీడీసీఎల్ సైబర్‌సిటీ వసంతనగర్ ఏఈ సత్యవాణి అల్లూరిని సన్మానిస్తున్న రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ చైర్మన్ వకుళాభరణం కృష్ణ మోహన్‌రావు

అబిడ్స్, సెప్టెంబర్ 22: మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని నిర్వహించే ఇంజినీర్స్ డేను మెగాసిటీ నవ కళావేదిక ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీజీఎస్‌పీడీసీఎల్ సైబర్‌సిటీ సర్కిల్ వసంతనగర్ అసిస్టెంట్ ఇంజినీర్ సత్యవాణి అల్లూరిని రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ చైర్మన్ వకుళాభరణం కృష్ణ మోహన్‌రావు సన్మానించారు. ఈ సందర్భంగా వకుళాభరణం కృష్ణమోహన్‌రావు మాట్లాడుతూ అసిస్టెంట్ ఇంజినీర్ సత్యవాణి అల్లూరి మోక్షగుండం విశ్వేశ్వరయ్యను ఆదర్శంగా తీసుకుని ఇరవై సంవత్సరాలు పలు ప్రాంతాలలో ప్రజలకు సేవలందించారని కొనియాడారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసి ఉత్తమ సేవలను అందించిందని ప్రశంసించారు. ఆమె చేసిన సేవలకు గుర్తింపుగా సార్ విశ్వేశ్వరయ్య స్మరణతో సన్మానించడం అభినందనీయమన్నారు.

## ముంపు సమస్యలు తలెత్తకుండా చూడాలి

లంగర్‌హౌస్ చెరువు వద్ద వర్షం నీరు ప్రవాహాన్ని పరిశీలిస్తున్న కార్వాన్ ఎమ్మెల్యే మహ్మద్ కౌసర్‌మొహినుద్దీన్ తదితరులు

మెహిదీపట్నం, సెప్టెంబర్ 22 : ప్రజలకు ముంపు సమస్యలు తలెత్తకుండా అధికారులు కృషి చేయాలని కార్వాన్ ఎమ్మెల్యే మహ్మద్ కౌసర్‌మొహినుద్దీన్ అన్నారు. ఆదివారం కార్వాన్ నియోజకవర్గంలోని లంగర్‌హౌస్,గోల్కొండ,నానల్‌నగర్,టోలిచౌకి డివిజన్‌లలో నాలాలను ,చెరువులను ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్ పరిశీలించారు. పై నుంచి వచ్చిన వర్షం నీరు మూసీలోకి వెళ్లే ప్రాంతాలను ఆయన పరిశీలించారు. ముంపునకు గురైన ప్రజలకు సహాయం అందించాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు, నానల్‌నగర్ కార్పొరేటర్ ఎండీ. ననీరుద్దీన్,ఎంఐఎం కార్పొరేటర్ల ప్రతినిధులు మహ్మద్ హరూన్ ఫర్హాన్, అమీర్,వజీఉజ్జామసిద్ధికీ తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రీయ సంప్రదాయ నృత్యాలతో అలరించిన చిన్నారులు

విజయ మాధవి సేవా సాంస్కృతిక అకాడమీ ఆధ్వర్యంలో తెలంగాణ సారస్వత పరిషత్తు హాలులో ఆదివారం సిరి మువ్వల మంజీరనాదం శీర్షికన నిర్వహించిన కార్యక్రమంలో పలువురు చిన్నారులు శాస్త్రీయ సంప్రదాయ నృత్యాంశాలను ప్రదర్శించారు. – తెలుగు యూనిర్శిటీ

## రైఫిల్ షూటింగ్ పోటీలలో దర్పల్లి తేజస్‌కు స్వర్ణ పతకం

ఇంటర్ స్కూల్ డిస్ట్రిక్ట్ లెవెల్ రైఫిల్ షూటింగ్ టోర్నమెంట్ కమ్ సెలక్షన్ పోటీలలోని ఫిస్టల్ విభాగంలో జియాగూడ విద్యాశ్రీ హై స్కూల్ విద్యార్థి దర్పల్లి తేజస్ స్వర్ణ పతకాన్ని సాధించారు. 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలలో జియాగూడ నివాసి తొమ్మిదవ తరగతి చదువుతున్న దర్పల్లి తేజస్ స్వర్ణ పతకాన్ని సాధించి అందరి మన్ననలు అందుకున్నారు. ఆదివారం స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో నాంపల్లిలోని మదీనా పబ్లిక్ స్కూల్‌లో అతడికి హైదరాబాద్ రైఫిల్ షూటింగ్ ఫిజికల్ డైరెక్టర్ ఎ జోసెఫ్ జోనాల్డ్ గోల్డ్ మెడల్‌ను బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్‌లు విజయ్ శేఖర్, అనితా రెడ్డి, వెంకటలక్ష్మి, కోచ్‌లు సయ్యద్ అబ్రార్ హుస్సేన్, సహస్రశ్రీ తదితరులు పాల్గొన్నారు. –అబిడ్స్, సెప్టెంబర్ 22

## వృద్ధుడి మృతి

కాచిగూడ, సెప్టెంబర్ 22: గుర్తు తెలియని వృద్ధుడు రైల్వే ప్లాట్‌ఫాంపై మృతి చెందాడు. కాచిగూడ రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..గుర్తు తెలియని 60 ఏండ్ల వృద్ధుడు శనివారం రాత్రి శివరాంపల్లి రైల్వేస్టేషన్‌లో ప్లాట్‌ఫాంపై పడి ఉన్నాడు. ఘటనా స్థలానికి చేరుకున్న కాచిగూడ రైల్వేపోలీసులు మృత దేహాన్ని స్వాధీనం చేసుకొని ఉస్మానియా దవాఖానకు తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

టీ.పీసీసీ అధ్యక్షుడికి సన్మానం

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా నియమితులైన మహేష్ గౌడ్‌ను ఆదివారం కార్వాన్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నర్సింహాగౌడ్ తదితరులు సన్మానించారు. – మెహిదీపట్నం

## గురువులను గౌరవించాలి

రవీంద్రభారతి,సెప్టెంబర్ 22 :గురువులను గౌరవించడం మన భారతీయ సంస్కృతిలో ఓ భాగమని కేంద్ర మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాలచారి అన్నారు.తల్లిదండ్రులు జన్మనిస్తే గురువులు విద్యార్థులకు మార్గ నిర్దేశానికి మార్గం చూపుతారన్నారు. భారత్ ఆర్ట్స్ అకాడమీ ,ఏబీసీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువందనం,గురురత్న, అభ్యుదయ పురస్కారాల ప్రదానోత్సవం ఆదివారం రవీంద్రభారతిలో నిర్వహించారు.భారత్ ఆర్ట్స్ అకాడమీ,ఏబీసీ నిర్వాహకుడు లయన్ కె.వి రమణారావు,లలితారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ సముద్రాల వేణుగోపాలచారి,నాట్యగురువు పశుమర్తి శేషుబాబు, పి.రమాదేవిలు విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి పలువురు గురువులకు గురురత్న,అభ్యుదయ పురస్కారాలను బహూకరించారు.అనంతరం డా.సముద్రాల వేణుగోపాలచారి మాట్లాడుతూ మన దేశ సంస్కృతి సంప్రదాయాలను ప్రతి ఒక్కరూ పరిరక్షించుకోవాల్సిన బాధ్యత గురువులు, ప్రభుత్వాలపై ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో కృష్ణవేణి,ఆదిత్యరెడ్డి, పద్మావతి,అర్చన తదితర కళాకారులు, గురువులు పాల్గొన్నారు.

గురువులను సత్కరిస్తున్న వక్తలు

## పాడి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

కార్వాన్, సెప్టెంబర్ 22 : పశు పోషణపై ఆధారపడి పాల ఉత్పత్తితో తమ జీవితాలు వెల్లదీస్తున్న పాడి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కార్వాన్ యాదవ సంఘం అధ్యక్షుడు బోడి అశోక్ కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. పాడి పశువులపై ఆధారపడిన పాల ఉత్పత్తిదారులు, పాడి రైతులు ఎదుర్కొంటున్న సమస్యల విషయమై ఆయన కార్వాన్ యాదవ సంఘం శ్రీ క్రిష్ణ భవన్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి సమస్యలు వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నగరంలోని పాల ఉత్పత్తిదారులకు ప్రభుత్వం నుండి ఎలాంటి సహాయ, సహకారాలు అందడం లేదని అందుకు విరుద్ధంగా ఇంట్లో 4–5 బర్లను పోషిస్తూ పాల ఉత్పత్తితో జీవిస్తున్న కుటుంబాల పై నల్లా బిల్లు, ఆస్తి పన్నులో కమర్షియల్ పేరుతో అదనపు వసూళ్ళు చేయడం దారుణమన్నారు. పశువులకు వైద్య పరంగా కూడా ప్రభుత్వం నుండి ఎలాంటి సహకారం లేదని ప్రైవేట్ వైద్యులను ఆశ్రయించడం వల్ల వేల రూపాయలు పశువుల వైద్యం కోసం ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాలలో పాడి రైతుల నుండి పాలు సేకరిస్తున్న ప్రభుత్వ, పైవేట్ డైరీలు మోసపూరితంగా వ్యవహరిస్తూ రైతులను మోసం చేస్తున్నట్లు అశోక్ యాదవ్ ఆరోపించారు. ఆవు పాలకు కనీసం రూ.50, బర్రె పాలకు కనీస ధర రూ.70 నిర్ణయించాలని డిమాండ్ చేశారు. పాల ధరను నిర్ణయించేందుకు పాల ప్యాట్‌ను కాకుండా పాలలోని ఎస్ఎన్ఎఫ్‌ను ప్రామాణికంగా తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో కార్వాన్ యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి బోడి అన్నూ యాదవ్, జి. సందేష్ యాదవ్,లతో పాటు ప్రతినిధులు సుధాకర్ యాదవ్, గోద లక్ష్మణ్ యాదవ్, వెంకటేష్ యాదవ్, ఉమాకాంత్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, నాగేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పాడి రైతుల సమస్యలపై మాట్లాడుతున్న కార్వాన్ యాదవ సంఘం అధ్యక్షుడు బోడి అశోక్ కుమార్ యాదవ్

## ఆకట్టుకున్న కూచిపూడి నృత్యం

శ్రీ శారద నృత్య నికేతన డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం 26 వార్షికోత్సవం కూచిపూడి నృత్య ప్రదర్శన రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వక్తలుగా దూరదర్శన్ డిప్యూటీ డైరెక్టర్ ఎన్.వి.రమణ,ఆర్.గిరిధర్ (ఐపీఎస్)లు విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కూచిపూడి నృత్యప్రదర్శను అంగరంగ వైభవంగా ప్రారంభించారు.అనంతరం వక్తలు మాట్లాడుతూ కూచిపూడి నృత్యం భారతీయ సంస్కృతి,సంప్రదాయమని ,ఈ కళలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీశారద నృత్య నికేతన డైరెక్టర్ శైలజ ప్రసాద్‌లు పాల్గొన్నారు.అనంతరం నృత్యకారిణిలు ప్రదర్శించిన కూచిపూడి నృత్యం ఆకట్టుకున్నది. –రవీంద్రభారతి,సెప్టెంబర్22

## గోషామహల్‌లో బీజేపీ సభ్యత్వం

భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదుకు ప్రజల నుంచి విశేష స్పందన వస్తోందని గోషామహల్ నియోజకవర్గం బీజేపీ కన్వీనర్ ఎం కృష్ణ పేర్కొన్నారు. పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా గోషామహల్ నియోజకవర్గం దత్తాత్రేయనగర్ డివిజన్ పరిధిలోని కుమార్‌వాడి హనుమాన్ ఆలయం నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన ప్రసంగిస్తూ దేశ ప్రధాని నరేంద్రమోడి చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్శితులై ప్రజలు పార్టీ సభ్యత్వాన్ని స్వీకరించేందుకు ముందుకు వస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఆర్ రమేష్, పద్మా రావు, సీహెచ్ శ్రీధర్, ఆర్ రాజ్‌కుమార్, రాఘవేందర్, కె గణేష్, ఆర్ చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు. (అబిడ్స్, సెప్టెంబర్ 22)

### పోక్సో చట్టాన్ని దుర్వినియోగం చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలి

చిక్కడపల్లి,సెప్టెంబర్ 22 : పోక్సో చట్టాన్ని దుర్వినియోగం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితుడు బుర్ర శ్రీనివాస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. పోక్సో చట్టం దుర్వినియోగాన్ని అడ్డుకోవాలని కోరుతూ ఆదివారం ఇందిరాపార్క్ ధర్నా చౌక్‌లో వద్ద మహిళలు, చిన్నారులతో కలిసి బుర్ర శ్రీనివాస్ నిరసిన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా బుర్ర శ్రీనివాస్ మాట్లాడుతూ చిన్న పిల్లలకు ప్రేమ పాఠం చెప్పానని తప్పుడు ఆరోపణలో కొందరు 2021లో చిక్కడపల్లి పీఎస్‌లో పోక్సో చట్టం కింద కేసు పెట్టించి తనను జైలుకు పంపారని ఆయన వాపాయారు. చట్టాలను దుర్వినియోగం చేసి అంగవైకల్యం ఉన్న తన లాంటి అమాయకులు బలికాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

### 25న జాతీయ స్థాయి ఖురాన్ కంఠస్థ పోటీలు

సుల్తాన్‌బజార్,సెప్టెంబర్ 22: ఈ నెల 25న జాతీయ స్థాయి మాహెరుల్ ఖురాన్ కంఠస్థ పోటీలను నిర్వహిస్తున్నట్లు ఎస్ఆర్‌జెడ్ ఎంటర్ ప్రైజెస్ సంస్థ చైర్మన్ ఖారీ అబ్దుల్ రహమాన్ తెలిపారు.ఈ మేరకు గన్ ఫౌండ్రీలోని మీడియా ప్లస్ ఆడిటోరియంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 25న జాతీయ స్థాయి ఖురాన్ కంఠస్థ పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు.ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి గుడిమల్కాపూర్‌లోని కింగ్ ప్యాలెస్‌లో బహుమతులను అందజేస్తామన్నారు.ఈ పోటీలలో మొదటి స్థానంలో నిలిచిన విజేతకు లక్ష నగదు,ద్వితీయం రూ. 50 వేలు ,తృతీయ స్థానంలో నిలిచిన విజేతకు రూ.25 వేల నగదును అందజేయడంతో పాటు ఈ ముగ్గురు విజేతలకు ఉచితంగా ఉమ్రా యాత్ర చేయిస్తామన్నారు.ఈ పోటీల్లో దేశ నలుమూలల నుండి హఫీజె ఖురాన్‌లో పాల్గొంటారన్నారు.ఈ సమా వేశంలో హఫీజ్ వకార్ యూనస్ అలీ ఖాన్,ముఫ్తీ మహమ్మద్ ముబీన్ ఖాస్మీ, హఫీజ్,ఖారీ మహమ్మద్ అబ్దుల్ రహీం తదితరులు పాల్గొన్నారు.

### 30న వక్తృత్వ పోటీలు

అమీర్‌పేట్, సెప్టెంబర్ 22 : అంతర్జాతీయ ఓజోన్ దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి (టీజీపీసీబీ) ఆధ్వర్యంలో ఈ నెల 30న వక్తృత్వ పోటీలు జరుగనున్నాయి. 'ఇండియా కూలింగ్ యాక్షన్ ప్లాన్' అనే అంశంపై జరిగే ఈ పోటీలకు డిగ్రీ, ఇంజినీరింగ్ కళాశాలలకు చెందిన నలుగురు చొప్పున ఓ బృందంగా ఏర్పడి ఈ పోటీల్లో పాల్గొనవచ్చిని అధికారులు తెలిపారు. . ఈ పోటీలు ఈ నెల 30న సనత్‌నగర్‌లోని టీజీపీసీబీ కేంద్ర కార్యాలయ ఆవరణలో ఉదయం 11 గంటలకు జరుగుతాయని, ఆసక్తిగల విద్యార్థులు తమ పేర్లను సంస్థ సీనియర్ ప్రాజెక్ట్ ఆఫీసర్ బి.నాగేశ్వర్‌రావు ( 9177303127), ఎ.సోమేశ్‌కుమార్ మీడియా కోఆర్డినేటర్ (9908179676)లను సంప్రదించాలని కోరారు.